1. పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండులో ప్రారంభం కావటానికి దోహదం చేసిన పరిస్థితులను వివరించుము?

A. 18వ శతాబ్దపు చివరి దశలో పారిశ్రామికీకరణలో జరిగిన మహత్తరమైన మార్పును సూచించేదిగా పారిశ్రామిక విప్లవం పిలవబడింది. ఇది వస్తూత్పత్తి, ప్రయాణ సాధనాలు, రవాణా సౌకర్యాలలో విప్లవాత్మకమైన మార్పును తెచ్చింది. పారిశ్రామిక విప్లవం ఆర్థిక రంగంలోనే గాక, సాంఘిక వ్యవస్థ నిర్మాణం, ప్రభుత్వ నిర్మాణాలతో పాటు మానవ జీవితంలోని వివిధ రంగాలపై సుదీర్ఘ ఫలితాలను కలిగించింది.

పారిశ్రామిక విప్లవం - వివరణ:-

కొంత కాలవ్యవధిలో ఒక క్రమంలో సంఘటనలు జరగటం, ఆ క్రమం తీవ్రతరంగా ఉధృతం కావటాన్ని విప్లవం అంటారు. విప్లవం అంటే పెను మార్పు అని అర్థం. దృక్పథంలో, సామాజిక అలవాట్లలో, పరిస్థితులలో వచ్చే సంపూర్ణమైన మార్పును, ప్రభుత్వ వ్యవహారాలలో, రూపాలలో వచ్చే ప్రముఖమైన మార్పును విప్లవం అని అనవచ్చును. మనం మొదట చెప్పుకున్న అర్థంలో ప్రభుత్వ రూపం

అని పిలవడం సబబు కాదని మనిషి పారిశ్రామిక పరిణామం (Industrial Evolution) అని పిలవడం ఉచితంగా ఉంటుందన్నాడు.

ఇంగ్లాండులో ప్రారంభం :-

ఉత్పత్తి పద్ధతుల్లో మార్పులకు స్థావరం కావటంలోను, ఆ మార్పు ఫలితాలను అనుభవించటంలోను, ఇతర దేశాలలో ఇంగ్లాండు మార్గదర్శకమైంది. "ప్రపంచ కర్మాగారం"గా పరిగణించబడినది. ఆధునాతనమైన యంత్రాగారాల స్థాపనకు దారితీసిన అనుకూల పరిస్థితులు, అవసరమైన రంగం ఇంగ్లాండులో సిద్ధంగా ఉండటమే అందుకు కారణం. ఇతర దేశాలలో ఈ మార్పు తరువాత వచ్చింది.

ఇంగ్లాండు అనుకూల పరిస్థితులు :-

నూలు పరిశ్రమకు తగిన వాతావరణం ఇంగ్లాండులో ఉంది. జలశక్తికి కొరతలేదు. కలప పదార్థాలకు కొరతలేదు. ఇనుము, బొగ్గు గనులు సొంత ఉన్నాయి. అవి పక్కపక్కనే దొరుకుతున్నాయి. ఫ్రాన్స్, జర్మని ఉన్నతి కావటంచేత రైలు ద్వారా రవాణాకు ఎక్కువ వీలు కలిగింది.

1) పెట్టుబడి :- కావలసినంత సంపద ఉండటం
వల్ల పెట్టుబడికి గల సమస్యలు ఇంగ్లాండులో
ఒక సమస్య కాలేదు. ఈ సంపదకు అనేక
కారణాలున్నాయి. 17 శతాబ్దం నుంచి ఇతర
దేశాలతో వర్తక వ్యాపారాలకు బ్రిటన్ ప్రసిద్ధి.
ఈ వర్తకం వల్ల పెద్దఎత్తున లాభాలు సంపాదిం
చింది. వర్తక వాణిజ్యాల నుంచే కాక పెట్టు
బడిదారీ పద్ధతి వ్యవసాయం వలన కూడా
నుంచి లాభాలు సంపాదించబడి.

2) కార్మికులు :- భారీ ఎత్తున ఉత్పత్తి
చేయడానికి కొత్తగా స్థాపించిన యంత్రాగారాలలో,
పరిశ్రమలలో పనిచేయుటానికి ఒయుక సంఖ్యలో
అవసరమైన కార్మికులు కూడా పెరిగిన ఆధారం
నుంచి లభించారు. ఒక వైపున బ్రిటిష్ జనాభా
పెరుగుతుంది. పంటల మార్పిడి కంటే మేలైన
వ్యవసాయ పద్ధతులు లాభదాయకం గాని మరి
వ్యవసాయ పద్ధతుల స్థానంలో వచ్చాయి.
ఇది ఆహార పెరుగుదలకు జనాభా పెరుగు
దలకు కారణమైంది.

3) రవాణా:- 18వ శతాబ్దంలో సముద్ర వ్యాపారానికి తగిన సాధన సామగ్రి ఇంగ్లాండుకి సమృద్ధిగా ఉంది. ఎన్నో రేవులున్నాయి. రోడ్లు, కాలువల నిర్మాణం వల్ల దేశంలో మొదట రవాణా సౌకర్యాలు ఆధునీకీకరణ చెంది అభివృద్ధి పొందాయి.

4) వైజ్ఞానిక వాతావరణం:-

ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించబడిన కొత్త యంత్రాలను కనుగొని దేశంలోని ఆర్థిక జీవనాన్ని మార్చివేసిన ప్రతిభావంతులైన సైంటిస్ట్, ఇంగ్లీష్ శాస్త్రవేత్తలను కలిగి ఉండటం బ్రిటిష్ సౌభాగ్యం.

Scanned with CamSc

1. ఇటలీ ఏకీకరణ ముందు ముఖ్య ఘట్టములు వివరించుము?

A వివరణం:-

నెపోలియన్ అనంతరం జరిగిన రాజకీయ చరిత్రలో అతి ప్రధానమైన అంశంగా పరిగణించబడిన వియన్నా కాంగ్రెస్ ద్వారా జర్మనీ, ఇటలీ దేశాలు అనే భాగములుగా విడిపోయి ఇతర దేశాల ఆధీనంలోకి వచ్చాయి. ఇటలీ దేశ ప్రజలలో జాతీయ భావం నెపోలియన్ వలన ఏర్పడినప్పటికీ, ఆ జాతీయ భావనను ఏకీకరణ ఘట్టమందు ఉపయోగించవలసి వచ్చెను.

వియన్నా కాంగ్రెస్ తీర్మానం:-

నెపోలియన్ పతనానంతరం ఆస్ట్రియా ప్రధాన మంత్రి అయిన మెటర్నిక్ నాయకత్వంలో జరిగిన వియన్నా కాంగ్రెస్ సమావేశ ప్రకారం ఇటలీ విభజనకు కారణం అయింది.

1. వెనీషియా, లంబార్డీ ప్రాంతములు ఆస్ట్రియా ఆధిపత్యానికి వచ్చెను.
2. పార్మా, టస్కనీ మొదలగు ప్రాంతాలు హాప్స్ బర్గ్

Scanned with CamScanner

వంశీయుల యాజమాన్యం క్రిందికి వచ్చెను.

3. రోమ్, రోమాగ్నా మొదలగు ప్రాంతాలు పోప్ ఆధిపత్యం క్రిందికి వచ్చెను.

4. నేపిల్స్, ఫెర్డినాండ్ ప్రాంతాలు బూర్బన్ వంశీయుల ప్రాబల్యం క్రిందికి వచ్చెను.

5. పీడ్మాంట్, సవాయ్, సార్డీనియా మొదలగు ప్రాంతాలు సార్డీనియా పాలకుడైన చార్లెస్ ఎల్బర్ట్ ఆధీనంలోకి వచ్చెను.

ఇలా అనేక ప్రదేశములు ఇటలీ దేశము నుంచి ఇతర దేశాలకు ముక్కలు ముక్కలుగా విభజింపబడెను.

## తొలి ప్రయత్నములు:-

వియన్నా కాంగ్రెస్ నిర్ణయము వలన విడిపోయిన ఇటలీ ఐక్యం చేయడానికి చేసిన తొలి ప్రయత్నాలను రహస్యం సంఘటనలు ప్రధానమైనవి. అటువంటి సంఘంలో కార్బొనరి అనే రహస్య సంఘం ఒకటి. విదేశీయులను తరిమివేసి, సమైక్య ఇటలీలో రాజ్యాంగబద్ధ జాతీయ ప్రభుత్వ స్థాపన ఈ సంఘం ముఖ్య

లక్ష్యం. ఈ సంఘానికి ఒక పతాకం, ఒక సాంకేతిక భాష, నియమ నిబంధనలు ఉన్నాయి. జాతీయత దీనికి ప్రాణం, స్వేచ్ఛా ఉదారతలు దీనికి ఊపిరులు వి. కార్బొనరీ అంటే "బొగ్గును కాల్చేవారు" అని అర్థం.

ఏకీకరణ ఘట్టములు:-

బొగ్గు కార్మికుల సంఘాల సహాయంతో విజృంభించిన ఇటలీ దేశ ప్రజల మేలు జాతీయ భావమును దృష్టిలో ఉంచుకొని అనేక మంది వ్యక్తులు ఏకీకరణ చేయడానికి ప్రయత్నం చేశారు వారిలో జోసఫ్ మాజిని, కౌంట్ కవూర్, గారిబాల్డి మొదలగు వారు.

జోసఫ్ మాజిని (1805-1872):-

జోసఫ్ మాజిని క్రీ.శ. 1805 సం॥లో జెనీవాలో జన్మించాడు. ఇతని తండ్రి విశ్వవిద్యాలయంలో ఆచార్యుడు. షేక్స్పియర్, డాంటే మొదలైన మేధావుల రచనలను చదివి అవగాహన చేసుకొన్నాడు. తన విచారాన్ని ప్రకటించే నిమిత్తం ఇతడు ఎల్లప్పుడు 'నల్లని దుస్తులు' ధరించేవాడు. కార్బొనరీ కార్యకలాపాలలో

పార్లమెంటుకు ప్రభుత్వం ఇతనిని బంధించి "సవాన జైలు" లో ఉంచింది. విడుదలై వచ్చిన తర్వాత క్రీ.శ. 1831వ సం॥లో "యంగ్ ఇటలీ" అనే రహస్య సంఘాన్ని స్థాపించాడు.

కౌంట్ కావూర్ (1810-61) :-

ఇటలీ ఏకీకరణలో ప్రధాన పాత్ర వహించిన రెండవ వ్యక్తి కౌంట్ కావూర్ ఇటలీ జాతీయ ఉద్యమంలో నాయకత్వం వహించి ఉదార స్వభావంతో సర్వశక్తులను సమకూర్చుకొని, ఏకీకరణ కోసం ప్రయత్నం చేసిన ఇతను సార్డీనియా పాలకుడు 19 శతాబ్దిని చరిత్రలో గొప్ప దౌత్యవేత్తల, రాజనీతిజ్ఞులలో ఇతడు ప్రముఖుడు.

లక్ష్యములు :-

సార్డీనియా పాలకునిగా, రిసార్జిమెంటు పత్రిక సంపాదకునిగా, ఏకీకరణ నాయకునిగా ఇటలీ దేశ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం సంపాదించి పెట్టడానికి రెండు నిర్దిష్టమైన లక్ష్యాలను నిర్ణయముగాని తద్వారా దృఢసంకల్పుడై కార్యదీక్షాపరుడై, తన ఆశయం సిద్ధి కోసం అడ్డంకులు శత్రువులు అయినవారందరినీ తన మిత్రులుగా

సమీకరించుకొని ఏకీకరణం చర్యలను చేపట్టాడు.

రెండవ ఘట్టము:-

ఫ్రాన్స్ సహాయంతో ఆస్ట్రియాను ఓడించి లంబార్డీ ప్రాంతమును సార్డీనియా దేశ వశపరుచుకోవడంతో ఉత్సాహవంతమైన పార్మ, టస్కనీ మొదలగు ప్రాంతీయ ప్రజలు చైతన్యవంతులైరి. ఇతర దేశాల ఆధీనంలో ఉన్న ఈ పరిపాలకులను తొలగించి సార్డీనియాలో కలిసిపోవాలని ప్రయత్నించిరి.

గారిబాల్డి:-

ఏకీకరణలో 3వ ఘట్టమునకు నాయకత్వం వహించిన గారిబాల్డి 1807లో నైస్ నగరంలో జన్మించెను. మాజినీ స్థాపించిన "యంగ్ ఇటలీ" సిద్ధాంతమునకు ప్రభావితుడై అందులో చేరి మాజినీ స్థాపించిన శిష్య వర్గంలో ముఖ్యుడైనాడు. కొంతకాలం సార్డీనియా నౌకాదళంలో పనిచేసెను. ఇటలీ ఏకీకరణ కోసం జరుగుతున్న ఉద్యమం ముందు చురుకుగా పాల్గొనుటచే ప్రభుత్వం ఇతనికి మరణ శిక్ష విధించెను. ఈ శిక్షకు భయపడి

6 మెకాని సార్డీనియా 1848లో ఇటలీకి
వచ్చెను.

ఇటలీ ఏకీకరణ సంపూర్ణత:-

వెనీషియా, సెంట్ పీటర్ఖుయ మ్యూర్
చే ఇటలీలో చేరవలసి యుండెను. ఈ ప్రాంతము
లు 1866 ఆస్ట్రో - ప్రష్యా యుద్ధం వలన 1870
లో ఫ్రాంకో ప్రష్యా యుద్ధం వలన ఇవన్నియు
ఇటలీలో విలీనం అయ్యెను.

ముగింపు:-

19వ శతాబ్దం ద్వితీయార్థంలో ఇటలీ
దేశాల్లో ఉదార జాతీయ ఉద్యమాలు బలం
చేసుకున్నాయి. వీటి ఫలితంగా 1871లో ఇటలీ
పట్టణాలలో రెండు ఏకీకరణల స్థానాలున్నాయి.
ఇది ఇటలీ - జర్మనీలో వరుసగా ఇతర
ప్రజాస్వామ్య నియంతృత్వాలకు ప్రతీకలుగా
నిలిచాయి. క్రిమియా ప్రష్యా యుద్ధం ఫలితంగా
ఇటలీ నుంచి ఆస్ట్రియా ను వెళ్ళగొట్టబడింది.
దీనికి కారకులు 'జోసఫ్ మాజినీ సైనిక
బలం' "కౌంట్ కావూర్ దౌత్యం", గారిబాల్డీ

1. రెండవ అలెగ్జాండర్ (1855-1881) ప్రవేశ పెట్టిన సంస్కరణలు మరియు పరిపాలన గురించి వ్రాయుము?

A పరిచయం:-

రష్యాను పరిపాలించిన రోమనోవ్ వంశస్థులలో సుప్రసిద్ధి పొందినవారు రెండవ అలెగ్జాండర్. ఇతని పాలనా కాలంలో నూతన శకము ఆరంభమైనట్లు చెప్పవచ్చు. మొదట నికొలస్ నిరంకుశ విధానమును అనుసరిస్తే, రెండవ అలెగ్జాండర్ ఉదార విధానాన్ని అనుసరించారు. వారు అలెగ్జాండర్ మొదటి నికొలస్ కుమారుడు తన తండ్రి మరణాంతరం రెండవ అలెగ్జాండర్ (1855-81) చక్రవర్తి అయ్యెను.

అతను ~~ఎదుర్కొన్న~~ ఎదుర్కొన్న సమస్యలు:-

1. నాడు ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్రములు ఉండేవి కావు.
2. ప్రభుత్వమును విమర్శించుట నేరము.
3. రష్యన్లు విదేశీయాత్రలు చేయరాదు.
4. పాఠశాల మందు రూసీకరణ విధానమును అమలుపరిచెను.

5. రష్యా క్రిమియా యుద్ధంలో పాల్గొని ఓటమి పొంది అవమాన కరమైన సంధి షరతులను అంగీకరించడంతో . ఇలా జరగడంతో రష్యా గౌరవ ప్రతిష్టలు దిగజారెను.

పాలనా సంస్కరణలు:-

స్వభావరీత్యా రెండవ అలెగ్జాండర్ ఉదారవాది కాకపోయినా కాలపరిస్థితి గమనించి దేశంలో అవసరమైన సంస్కరణలు చేయవలెనని ఉద్దేశమున్నవాడు. సైనిక విప్లవంలో శిక్షితులై సైబీరియాకు చేరిన ఖైదీలను విడుదలం చేశాడు. తరువాత రష్యా సహజ సంపదను అభివృద్ధి చేసే వర్తక వాణిజ్యాలు ప్రోత్సహించెను.

1. సేద్యపు బానిసత్వమును రద్దుగావించుట(1861):-

రష్యా ప్రధానంగా వ్యవసాయక దేశము. దీని తొమ్మిది వందల సంవత్సరాల నుండి భూమి పెద్ద పెద్ద ఎస్టేటులుగా ఉండి చక్రవర్తికి , వారి బంధు వంశానికి, ఆ భూస్వాములకి చెంది ఉండేది. ఆ భూస్వాముల కింద కుటుంబాలు దాదాపు ఒక లక్ష ఉండేవి. రైతు బానిసలు భూమిని అంటి పెట్టుకొని తమ భూస్వామి అనుమతి లేనిదే

విడిపోవడానికి వీలుండేది కాదు. అటువంటివ్యక్తి నుంచి బానిసలను విముక్తి చేయడానికి రెండవ అలెగ్జాండర్ 1861 మార్చి 3న బానిస విముక్తి ప్రకటించి బానిసత్వమును రద్దు గావించెను.

స్థానిక ప్రభుత్వము:-

క్రిమియా యుద్ధం ముగిసిన పాలనా నిర్వహణ లోటు బాగా కనిపించింది. అందుచేత స్థానిక పాలనలో రెండవ అలెగ్జాండర్ మార్పులు ప్రవేశ పెట్టినాడు. అధికార వికేంద్రీకరణ స్థానిక స్వయంపాలన సిద్ధాంతాల ననుసరించి కొత్త మండలాలను జెమ్‌స్ట్వోలు అనే వాటిని జిల్లాకొకటి చొప్పున 1864 చట్టం ప్రకారం 33 జిల్లాలను ప్రవేశపెట్టినాడు.

న్యాయ సంస్కరణలు:-

న్యాయ శాఖలో 1862 కొన్ని సంస్కరణలు రెండవ అలెగ్జాండర్ ప్రవేశపెట్టినాడు. న్యాయ వ్యవస్థను ప్రత్యేక ప్రతిపత్తి గౌరవం కల్పించుటకు కార్యనిర్వాహక శాఖ నుండి న్యాయశాఖను వేరు చేసి సివిల్, క్రిమినల్ న్యాయస్థానంను రూపొందించాడు. న్యాయ మూర్తులను ప్రభుత్వంచే నియమించె విధానాలను సవరించి వారిని ప్రజలచే ఎన్నుకొనే విధానము ప్రవేశపెట్టెను.

తదితర సంస్కరణలు:-

1. పత్రికా స్వాతంత్ర్యంను ప్రకటించి పత్రికలపై గావించిన అనేక ఆంక్షలను రద్దుగావించెను.
2. రష్యన్లకు విదేశీయాత్రలను అనుమతించెను.
3. విశ్వ విద్యాలయాలపై ప్రభుత్వ ఆధిపత్యంను తగ్గించెను. అంతే కాకుండా విద్యార్థులకై అనేక చర్యలను తీసుకొనెను.
4. పాశ్చాత్య సంప్రదాయాలను ప్రవేశపెట్టి రష్యా నాగరికతను తీర్చిదిద్దెను.
5. వాణిజ్యం సంవృద్ధిని సాధించుటకు అనేక పరిశ్రమలను స్థాపించెను.

సనాతన చర్యలు:-

నాడు పోలాండ్ రష్యా పరిధిలో కలదు. అప్పటి ఇటువంటి ఏకీకరణ పాలన ఉత్సాహవంతమైన పోలాండ్ ప్రజలు తమపై నెలకొనియున్న రష్యా ప్రాభల్యం తొలగించాలని వారిపై తిరుగుబాటు చేసిరి.

విదేశాంగ విధానము:-

అంతరంగిక విధానములో తన సంస్కరణల ద్వారా విజయం సాధించుటలో అంతరంగిక విదేశాలలో రష్యా కీర్తిని పెంచెను.

1. క్రిమియా యుద్ధంలో కోల్పోయిన గౌరవ ప్రతిష్టలను పునరుద్ధరించుట.

2. పసిఫిక్ తీరాన రష్యాకు నావా కేంద్రమును ఏర్పాటు చేయుట.

3. చైనా నుండి కొంత భూభాగమును సంపాదించుట.

4. అంతేకాక రష్యా ఆఫ్ఘనిస్తాన్, పర్షియా సరిహద్దుల ద్వారా విస్తరించ గలిగింది.

5. ఇంకా కాకసస్ ప్రాంతంలో కూడా రష్యా విస్తరిస్తూనే ఉంది.

ముగింపు:-

పై విధంగా రెండవ అలెగ్జాండర్ అనేక ప్రజాహిత కార్యక్రమాలను ప్రవేశపెట్టి, రష్యా కీర్తిని, ప్రతిష్టని సంపాదించి, రష్యాను పాలించిన రోమనోవ్ వంశస్థులలో అగ్రగణ్యుడిగా పేరు పొందడమే కాకుండా ప్రపంచ గొప్ప చక్రవర్తిగా కీర్తించబడెను. ఇతడు చివరిగా 1881లో ఒక నిహిలిస్ట్ చేతుల లో హతుడయ్యాడని తెలుస్తుంది.

1. 1878 లో సమావేశమైన బెర్లిన్ కాంగ్రెస్ సమావేశం వివరించి, నాటి నుండి 1914 వరకు ఐరోపా సమస్య లో జరిగిన సంఘటనలను సమీక్షించుము?

A ఉపోద్ఘాతం:-

1853 సంవత్సరంలో క్రిమియా యుద్ధం జరిగిన నాటి నుండి మొదటి ప్రపంచ యుద్ధం వరకు ఐరోపా ఖండం లో అనేక రకములైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అటువంటి సంఘటనలలో బెర్లిన్ కాంగ్రెస్ సమావేశం అతి ప్రధానమైనది.

- బెర్లిన్ కాంగ్రెస్ సమావేశం(1878 జూన్ 13):-

బాల్కన్ రాజ్యాలలో నానాటికి రష్యా పెరుగుతున్న అధికార ప్రాధాన్యత క్రమంగా పెరిగి పోవడంతో అది సహించలేని ఇంగ్లాండ్, ఆస్ట్రియా దేశాలు ఏ విధంగానైనా బాల్కన్ రాష్ట్రాలలో రష్యా ప్రాబల్యం తగ్గించి ఆక్రమించిన గతంలో రష్యా కుదుర్చుకున్న శాన్ స్టెఫానో సంధి మార్పులు చేర్పులు చేయవలసినదిగా ఇంగ్లాండ్ ఆస్ట్రియా దేశాలు ఒత్తిడి తీసుకొని రాగా దానికి అంగీకరించెను. ఇందుకై జూన్ 13- 1878లో బెర్లిన్ నగరం నందు 4

Scanned with CamScanner

దేశాల వారు అనగా ఇంగ్లాండ్, ఆస్ట్రియా, రష్యా, జర్మనీ దేశాల వారు నిర్వహించిన సమావేశాలను బెర్లిన్ కాంగ్రెస్ అని సమీక్షణం చేసిరి.

తీర్మానాలు:-

1. బల్గేరియా అను ప్రాంతమును రెండు ప్రాంతంలుగా విభజించుటకు తీర్మానించును.
2. విభజించిన భాగాల నుండి బల్గేరియా రూమేనియా, మసిడోనియా అనే రాజ్యములుగా విభజింపబడెను.
3. బాటుమ్, కార్స్ మొ॥ ప్రాంతంలనకు రష్యా పొందను.
4. బోస్నియా హెర్జిగోవినియాలు ఆస్ట్రియా పరిపాలనలో ఉంచబడును.
5. ఇంగ్లాండ్, సైప్రస్ ద్వీపమును పొందెను.
6. రుమేనియా, సెర్బియా, మాంటినిగ్రో రాజ్యములు స్వతంత్రముగా గుర్తించబడెను.

విమర్శ:-

బెర్లిన్ ~~కాంగ్రె~~ కాంగ్రెస్ తీసుకొన్న నిర్ణయములు సమంజసం కైనవి కావు. ఎందుకనగా టర్కీ యొక్క ప్రాదేశిక సమగ్రతను ఆస్ట్రియా ఇంగ్లాండు ఉల్లంఘించినవి. టర్కీ సామ్రాజ్యం

ప్రధానమైన తరువాత క్రైమియా ఇంగ్లాండు దేశము, టర్కీ ప్రాంతములను రక్షించుకొనుటకు ప్రసిద్ధి మైత్రేను.

బల్గేరియా ఏకీకరణ 1885 :-

బెర్లిన్ కాంగ్రెస్ తీసుకొన్న నిర్ణయం తాత్కాలిక మైనది. జాతీయ భావ ప్రేరేపితులైన రుమేనియాలో బల్గేరియన్లు తిరుగుబాటు చేసి టర్కిష్ అధికారం ఏకీకరణకు రష్యా అభ్యంతరం చెప్పెను. అయినా ఇంగ్లాండు బల్గేరియన్లకు మద్దతు ఇచ్చెను. చివరకు రష్యా ప్రయత్నాలు విఫలమై సమైక్య బల్గేరియా రూపొందించెను.

అర్మేనియా తిరుగుబాటు:-

టర్కీ సుల్తాన్ బెర్లిన్ కాంగ్రెస్ నిర్ణయములు త్రోసిపుచ్చి, అర్మేనియా నందు ఉదారపాలనా వ్యవస్థను రూపొందించలేదు. తత్ఫలితంగా సుల్తాన్ దుష్పరిపాలనను సహించని అర్మేనియా క్రైస్తవులు తరచుగా తిరుగుబాటు చేయుచుండిరి. కాని సుల్తాన్ దాదాపు 50 వేల అర్మేనియా క్రైస్తవులను దారుణంగా వధించి తిరుగుబాటు అణిచివేసెను.

## యంగ్ టర్కీ ఉద్యమం:-

శిథిల వ్యవస్థలో ఉన్న టర్కీని పునరుజ్జీవనం చేయుటకు దేశభక్తులైన విద్యావంతులు అయిన యువకులు ఒక ఉద్యమమును ప్రారంభించిరి. దీనిని "యంగ్ టర్కీ ఉద్యమం" అని అంటారు. 1911 లో ఇటలీ టర్కీ ఉద్యమకారుల "అన్వర్" లచే నాయకత్వాన టర్కీ ఐక్యకరణ ఉద్యమమును ప్రారంభించి మసిడోనియా, అల్బేనియా మొదలగు ప్రాంతములు యందలి క్రైస్తవులను చిత్రహింసలు చేయసాగిరి. అంతట బాల్కన్ జాతీయులలో టర్కీ విభజించినను అరికట్టాలని భావం వృద్ధి చెందును.

## 1వ బాల్కన్ యుద్ధము:-

టర్కీ సుల్తాన్ వారూ హింసాకాండను మాపుచేయక బాల్కన్ ప్రాంతంలోని అల్బేనియా, సెర్బియా, మాంటెనెగ్రో గ్రీకు రాజ్యములు తమలోని విభేదములను విస్మరించి బాల్కన్ సమైక్యత రూపొందెను. ఈ కూటమి బాల్కన్ ప్రాంతమందలి క్రైస్తవులను రక్షించుటకు "మసిడోనియాను"

టర్కీ పాలన నుండి విముక్తి చెయుటకు నిశ్చయించెను. బాల్కన్ కూటమి 1912లో టర్కీపై యుద్ధం ప్రకటించిరి. దీని సహాయంతో మొదటి బాల్కన్ యుద్ధము 1913లో "లండన్ సంధి"తో ముగిసెను.

2వ బాల్కన్ యుద్ధము:-

లండన్ సంధి తదనంతరము జయించిన రాజ్యముల విషయంలో బాల్కన్ రాజ్యములకు మధ్య విభేదం వచ్చెను. ఈ యుద్ధము టర్కీ సుల్తానుకు, బాల్కన్ రాజ్యములకు కాక కేవలం బాల్కన్ రాజ్యములకు మధ్య మాత్రమే జరిగెను. యుడిమంటెక్ సముద్ర మార్గమును బల్గేరియా మూసివేయుటంచె సెర్బియా ఆ మార్గం తన ఆధీనత్వం క్రింద ఉండవలెనని కోరెను. ఈ యుద్ధమున బల్గేరియా చిత్తుగా ఓడిపోయి చివర ఆగస్టు 1913 "బుకారెస్ట్" సంధి చేసుకొనుటతో 2వ బాల్కన్ యుద్ధం సమాప్తమయ్యెను.

1. రెండవ ప్రపంచ యుద్ధంకు గల కారణాలు తెల్పి, వాటి ఫలితాలను వివరించుము?

~~ఉపోద్ఘాతం~~ పరిచయం:-

1939 సెప్టెంబరు 1న ప్రారంభమైన రెండవ ప్రపంచ యుద్ధం మొదటి ప్రపంచ యుద్ధం వలె ఐరోపా ఖండంలో ప్రారంభమైన మొదటి ప్రపంచ యుద్ధం కంటె భీకరమైనది. ఈ యుద్ధంలో మొదటిసారిగా అణు ఆయుధాలను ఉపయోగించబడెను.

తీవ్ర జాతీయ భావం:-

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్ ఖండము వాసులందు పెచ్చు పెరిగిన తీవ్ర జాతీయ వాదం రెండవ ప్రపంచ యుద్ధంకు కారణం అయ్యెను. వర్సైల్ సంధి జర్మనీ, ఇటలీ దేశములకు విధించిన షరతులు ఆ దేశాల యందు తమ జాతీయ వాదము ప్రేరేపించను. వర్సైల్ సంధి వలన జర్మనీకు, హంగేరియు ఆస్ట్రియాల మధ్య విదేశీ పాలన క్రిందకు వచ్చెను. వారు తమ జాతీయ వాసులందు చేరవలనని కాంక్షించి విభి ఖనములను హిట్లర్, ముస్సోలిని ప్రోత్సహించి దుర్మార్గమునకు

ఉపయోగించారు. ఇలా ఒక జాతి ద్వేషించుటపై అంతర్జాతీయ అవగాహన నశించి సంఘర్షణలకు కారణం అయ్యెను.

**సామ్రాజ్య వాదము:-**

మొదటి ప్రపంచ యుద్ధానంతరం జర్మనీ, ఇటలీ దేశాలందు అవతరించిన నాజిజం, ఫాసిజం తీవ్ర జాతీయ వాదంను రెచ్చగొట్టెను. కేంద్రీకృతంగా యుద్ధాలు చేసి విజయం సాధించి తమ జాతీయ ఔన్నత్యంను చాటుటకు ఆ దేశం సంసిద్ధం అయ్యెను. హిట్లర్ వర్సైల్స్ సంధి వలన జర్మనీ దేశము కోల్పోయిన రాజ్యాలను తిరిగి పొందుటకు జర్మనీకి ప్రపంచ ఆధిక్యతను కలుగజేయుటకు జర్మనీలను యుద్ధ ఉన్మాదులుగా గావించెను.

**భిన్న రాజకీయ భావముల మధ్య సంఘర్షణ:-**

మొదటి ప్రపంచ యుద్ధానంతరం భిన్న రాజకీయ సిద్ధాంతాలైన ప్రజాస్వామ్య నియంతృత్వ విధానం మధ్య ప్రబలినను సంఘర్షణచే రెండవ ప్రపంచ యుద్ధమునకు మరొక కారణం. ప్రజాస్వామ్యంనకు ప్రాతినిధ్యం వహించి అమెరికా ప్రజాస్వామ్య

[illegible] మొదటి ప్రపంచయుద్ధంలో పాల్గొనెను.

## కమ్యూనిజం వ్యాప్తి :-

1917 రష్యన్ విప్లవం తదనంతరం రష్యాలో లెనిన్ నాయకత్వంన రూపొందించిన కమ్యూనిస్టు ప్రభుత్వం కమ్యూనిజంను ప్రపంచ వ్యాప్తం చేయుటకు తన ధ్యేయము ప్రకటించెను. అంతటి నాజీలు, ఫాసిస్టులు రష్యాను తమ శత్రువుగా పరిగణించెను. తమ దేశాలు కమ్యూనిజం ప్రభావాలను తీసుకోకుండా జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినీ కృతనిశ్చయులైనారు. ఈ కూటమికి వ్యతిరేకంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్ రష్యాలు మరొక కూటమిగా రూపొందెను.

## నానాజాతి సమితి వైఫల్యం :-

మొదటి ప్రపంచ యుద్ధానంతరం విల్సన్ ప్రభువు వలన రూపొందించిన నానాజాతి సమితి నిరాయుధీకరణ విషయంలో చేసిన ప్రయత్నాలు విఫలమై యూరప్ లోని శాంతి భద్రతలకు ఆటంకం కలిగించెను. తత్ఫలితంగా కొన్ని దేశములు సామ్రాజ్య వాదములో, నూతన వలసగ్రామాలను తయారు చేయుటకు ప్రారంభించెను.

## హిట్లర్ సామ్రాజ్య కాంక్ష :-

రెండవ ప్రపంచ యుద్ధమునకు ముఖ్య కారణం హిట్లర్ సంక్రమణ విధానం. హిట్లర్ జర్మనీని శక్తివంతమైన రాజ్యంగా తీర్చిదిద్దిన అనంతరం సువిశాల జర్మన్ సామ్రాజ్యమును స్థాపించెను.

1. వర్సైల్స్ సంధి ప్రకారం నిర్ణయించిన సైనిక ముందరి వైన "రైన్" ప్రాంతమును 1936 లో ఆక్రమించెను.

2. తరువాత 1938 ఆస్ట్రియాను కలుపుకొను కమ్యూనిస్టు దేశంలో రష్యాకు వ్యతిరేకంగా జపాన్ ఇటలీలో కలిసి అగ్రరాజ్యకూటమిగా ఏర్పరచెను.

## ఫలితాలు:-

1. ఇటలీ, బల్గేరియా, హంగేరి, రుమేనియా, ఫిన్లాండ్ లు యుద్ధ నష్టపరిహారం క్రింద రష్యాకు కొంత కొంత ధనమును చెల్లించవలసి వచ్చెను.

2. జర్మనీ యుద్ధానంతరం రెండుగ విభక్తం

అయెను. అని తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీ, "జర్మనీ డెమొక్రటిక్ ఆఫ్ జర్మనీ" అనే పేరుతో ఒక రాజ్యాంగం రూపొందెను దీనినే రాజధాని బాన్.

3. యుద్ధంనకు పూర్వం అగ్రరాజ్యంగా ఉన్న జపాన్ యుద్ధానంతరం పూర్తిగా పతనం అయ్యెను.

4. యుద్ధ బాధిత దేశముల పునరుద్ధరణకు తగిన ఆర్థిక సదుపాయాలను కలుగజేయుటకు ప్రయత్నం చేసెను.

5 భవిష్యత్తులో యుద్ధాలను నివారించి అంతర్జాతీయ శాంతి సాధించే తలంపుతో 1945 అక్టోబరు 24న "ఐక్యరాజ్య సమితి" ~~[illegible]~~ ఆవిర్భవించెను.